సాక్షి 24/7
చిత్తూరు
సోమవారం 22-8-2016

# మహిళా సంఘాలతోనే ఆర్థిక పరిపుష్టి

మాజీ స్పీకర్ డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న అగరాల ఈశ్వర్‌రెడ్డి

తిరుపతి రూరల్: మహిళా స్వయం సహాయక బృందాలు బలోపేతమైనప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టి అవుతుందని మాజీ స్పీకర్ డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. భారత గ్రామీణ అధ్యయనం, పరిశోధన అకాడమి ఆధ్వర్యంలో తిరుపతిలో రెండు రోజులుగా ఆర్థిక స్వావలంబనలో స్వయం సహాయక బృందాల పాత్ర అనే అంశంపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అగరాల ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ సంస్థలు బలోపేతం కావాలని, గ్రామాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని సూచించారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి మరిన్ని పథకాలను ప్రవేశ పెట్టాలని కోరారు. ఈ సదస్సులో ఆరు సిఫారసులు చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపనున్నట్లు సంస్థ సంచాలకులు డాక్టర్ వి.సుందర్ రామ్ పేర్కొన్నారు.

ఈ సదస్సులో పత్ర సమర్పణ చేసిన వారికి అగరాల ఈశ్వర్‌రెడ్డి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సదస్సులో సంస్థ అధ్యక్షుడు, మాజీ ఎంపీ రామచంద్రారెడ్డి, ఆచార్య రంగారెడ్డి, ఆచార్య గోపీనాథరెడ్డి, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ హిరణ్యలతాదేవి, డాక్టర్ రజనీ, డాక్టర్ పద్మావతి, వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

**తీర్మానాలివి..**

1. మహిళా సంఘాలకు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.
2. నాణ్యమైన ఆహార ఉత్పత్తులపై డ్వాక్రా సంఘాలకు శిక్షణ ఇవ్వాలి.
3. పంటల సాగుపై మెళకువలు నేర్పాలి.
4. మహిళా సంఘాలు నిర్వహించే వ్యాపార లావాదేవీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ప్రకటించాలి.
5. ఆర్థిక అంశాలతో పాటు సాంఘిక అంశాలపైనా మహిళా సంఘాలను భాగస్వాములను చేయాలి.
6. జాతీయ నిధులను సంఘాలు సక్రమంగా వినియోగించుకునేలా పారదర్శక వ్యవస్థను రూపొందించాలి.